రైతే దేశానికి భరోసా
వ్యవసాయమే ప్రజల ఆదగాలి

రైతు బలం... దేశం బలం

# ఆద్విత

వ్యవసాయ పత్రిక
( టి మీడియా అనుబంధం )

తెలుగు రాష్ట్రాల
రైతుల కోసం...
రైతన్నల గోంతుక...

- సంపుటి : 01
- సంచిక : 01
- తేదీ : 03-10-2026 శనివారం
- పేజీలు : 01




# కోనసీమ కొబ్బరికి పెరిగిన ధరలు..

## ఆనందంలో రైతులు



కొబ్బరికాయకు
రూ.20 నుండి
రూ.23 వరకు
1000 కొబ్బరికాయలు
రూ.20 వేల నుండి
23 వేల వరకు

- పండుగల సీజన్‌తో పెరిగిన కొబ్బరి ధరలు
- దసరా, దీపావళి, కార్తీక సీఃనవం నటద్ధుటతో ఎగుమతులు ఊపందుకున్నాయి
- కోనసీమ నుంచి రోజుకు 70 లారీలకు పైగా ఇతర రాష్ట్రాలకు ఎగుమతులు
- మొన్నటి వరకు రూ.16, 17 ఉన్న ధరలు ఇప్పుడు రూ.20 నుండి 23 వరకు
- అరటి ధరలు కూడా ఆశాజనకంగా ఉండటంతో రైతుల్లో ఆనందం

**అంబేద్కర్ కోనసీమ:** అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పెరిగిన కొబ్బరి ధరలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు కొబ్బరి రైతులు. గత కొంతకాలంగా మందగొందిగా ఉన్న కొబ్బరి ., ఇప్పుడు రానున్న దసరా, దీపావళి పండుగలు నటద్ధుత్తలో ధరలు పెరిగాయి. 20 రూపాయల నుండి 23 వరకు కొబ్బరికాయకు ధర పెరిగింది. 1000 కొబ్బరికాయలు ధర 20వేల నుండి 23 వేల వరకు పలుకుతున్నాయి.

ఈ కొబ్బరి ధరలు రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉందంటున్నారు కొబ్బరి వ్యాపారులు.

రానున్నది పండుగల సీజన్ కావడంతో ధరలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు కొబ్బరి రైతులు, వ్యాపారులు. దసరా, దీపావళి, కార్తీక మాసం పర్వదినాలు కావడంతో ఇప్పటి నుండే ఎగుమతులు ఊపందుకున్నాయి.

కోనసీమ నుండి హర్యానా, ఉత్తరప్రదేశ్, గుజరాత్, బీహార్, చత్తీస్ పఘడ్, మహారాష్ట్ర రాష్ట్రాలకు రోంంకు 70 లారీలకు పైగా ఎగుమతులు అవుతున్నాయని వ్యాపారులు. పండుగ సీజన్‌లో ఎగుమతులు మరింత పెరుగుతాయని అంటున్నారు.



మొన్నటి వరకు నిలకడగా 16, 17 రూపాయలు ఉన్న కొబ్బరి ధరలు ఒక్కసారిగా పెరిగిడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు రైతులు, వ్యాపారులు. కొబ్బరి ధరలతో పాటు అరటి ధరలు కూడా ఆశాజనకంగా ఉండటంతో కొబ్బరి రైతులు, అరటి రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పండుగలు రైతులకు కలిసి వస్తాయని అంటున్నారు.

# నారాయణపేట జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని దీక్ష



- వర్షాలు లేక పంటలు ఎండిపోయాయి
- సాగు, తాగు నీటికి ఇబ్బందులు
- పత్తికి క్వింటాకు రూ.10 వేలు మద్దతు ధర
- నష్టపోయిన పంటలకు ఎకరాకు రూ.25 వేల సహాయం
- బిజ్వారం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త దీక్ష

**నారాయణపేట:** రాష్ట్రంలో కరువు పరిస్థితులు నెలకొన్నాయి. వర్షాలు లేక, ఉన నీటిని జాగ్రత్తగా వాడుకోలేని అవసార్థతతో పంటలు ఎండపోయి రైతులు అప్పుల పాలవుతున్నారు. సాగు, తాగు నీటికి కూడా ఇబ్బంది పడాల్సిన దుస్థితి నెలకొంది. ఈ క్రమంలో ప్రభుత్వ అలసత్వంపై తమ అసంతతృప్తి వ్యక్తపమవుతూ నారాయణపేట జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఊటూరు మండలంలోని బిజ్వారం గ్రామానికి చెందిన హెచ్ నరసింహ అనే సామాజిక కార్యకర్త బిజ్వారం, పులిమామడి గ్రామ శివారు లోని వ్యవసాయ పొలంలో కొద్ది గంటలపాటు దీక్ష చేపడతానని ప్రకటించారు. అటాదే పత్తికి క్వింటాకు రూ.1౦ం వేలు పట ధర, పంట నష్టానికి ఎకరాకు రూ.25 వేల సాయం చేయాలని డిమాండ్ చేశారు.

# ఎల్ నినో ఎఫెక్ట్‌తో వాతావరణంలో భారీ మార్పులు..

## దక్షిణాదికి కీలక హెచ్చరిక!



- ఈశాన్య రుతుపవనాలు అక్టోబర్ 15-21 మధ్య ప్రవేశం
- దక్షిణ తమిళనాడు, కేరళలో అధిక వర్షపాత అవకాశం
- గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువ
- ఎల్ నినో ప్రభావం 2027 మార్చి వరకు కొనసాగవచ్చు
- దక్షిణ AP, తమిళనాడు, పుదుచేరి, కేరళపై తుపాన్ల ప్రభావం తక్కువ
- ప్రతి గ్రామపంచాయతీలోన వర్షమాపక యంత్రం లక్ష్యం

**చెన్నై:** దేశంలోని దక్షిణ ప్రాంతాల్లో వాతావరణ పరిస్థితులపై భారత వాతావరణ శాఖ (IMD) కీలక అంచనాలను వెల్లడించింది. ఈశాన్య రుతుపవనాలు అక్టోబర్ 15నుండి 21 మధ్య దక్షిణ ద్వీపకల్ప భారతదేశంలోకి ప్రవేశించే అవకాశం ఉంగొంది. ప్రస్తుటట నైరుతి రుతుపవనాలు మరికొన్ని రోజుల్లో పూర్తిగా ఉపసంహరించుకుయాయని తెలిసింది. ఎల్ నినో ప్రభావం నవంబర్ చివరి వరకు బలంగా కొనసాగి, 2027 మార్చి వరకు ప్రభావాలు కొనసాగవచ్చని IMD అంచనా వేసింది.